RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి :1 సంచిక : 25 | మంగళవారం09 జులై2024 | పేజీలు : 6 | Digital Edition

## వర్షం ఎఫెక్ట్.. 50 విమానాలు రద్దు



ప్రజాగొంతుక న్యూస్ డెస్క్:

వర్షం ఎఫెక్ట్.. 50 విమానాలు రద్దు

దేశ ఆర్థిక రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తాయి. వర్షాల కారణంగా 50కి పైగా విమానాలు రద్దయ్యాయి. కొద్దిసేపు రన్‌వే కార్యకలాపాలను సస్పెండ్ చేయగా.. మొత్తం 27 విమానాలను దారి మళ్లించారు. ఆ విమానాలన్నీ హైదరాబాద్, అహ్మదాబాద్, ఇండోర్ వంటి ప్రాంతాల్లో ల్యాండ్ అయ్యాయి. దారి మళ్లించిన విమానాలకు ఆలస్యమైతే అవసరమైన ఏర్పాట్లు చేయడంపై దృష్టి పెట్టామని ఎయిర్ పోర్టు అధికారులు తెలిపారు.

## వైఎస్ఆర్ మాకు స్ఫూర్తి: రేవంత్





మన సాక్షి గొంతుక డెస్క్:

ఈ మధ్య కడప పార్లమెంటుకు ఉపన్నిక వస్తుందని పేపర్లలో వస్తుందని.. నిజంగా కడప పార్లమెం టుకు ఉప ఎన్నిక వస్తే ఊరూరు తిరిగే బాధ్యత తాను తీసుకుం టానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. కడప పౌరుషాన్ని ఢిల్లీకి తాకే సందర్భం వస్తే కడపలోనే ఉంటా... గల్లీ.. గల్లీ తిరుగుతానని.. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలి అంటారు.. ఇదే గడ్డ నుంచి పోరాటం మొదలు పెడతాం మీరందరు కలిసి రండి అంటూ పిలుపునిచ్చారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమం సోమవారం సాయంత్రం మంగళగిరిలో జరిగింది. ఈ సభకు రాష్ట్ర పార్టీ సీనియర్ నేతలతోపాటు తెలంగాణా సీఎం రేవంత్రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో సహా హాజరయ్యారు. తొలుత వైఎస్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ జ్ఞాపకాలు కాలం గడిచిన కొద్దీ పేదవాళ్ళ గుండెల్లో బలపడుతున్నాయని, ఆయన లేని లోటు మనకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఏపీలో పార్టీ బలహీనంగా ఉన్నా అభిమానులకు కొదువ లేదన్నారు.వైఎస్సార్తో తనకు భిన్నమైన అనుభవం ఉందని మొదటిసారి శాసనమండలిలో అడుగు పెట్టిన తాన ప్రధాన ప్రతిపక్షం నుంచి వైఎస్ దృష్టిలో పడాలని మండలిలో బలమైన వాదనలు వినిపించేవాడినన్నారు. పిల్లవాడు అని కాకుండా ప్రతి అంశానికి సమాధానం చెప్పేవాడని, కొత్తగా సభలో వచ్చిన సభ్యులు అవగా హనతో మాట్లాడుతున్నారు. వాళ్లకు మనం అవకాశం ఇవ్వాలని అనేవారన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా వైఎస్సార్ తీరు మనకు ఆదర్శమని, ఎవరు వినతి పత్రం ఇచ్చినా అందరికీ సమయం ఇచ్చేవాడు, ప్రజా దర్బార్లో అన్ని విజ్ఞప్తులు స్వీకరిం చేవాడని, తన పాలన ఒక చెరగని ముద్ర అని కొనియాడారు.

## కూటమిలో 'నామినేటెడ్' పంపకాలు

### పదవులు కోరుతున్న జనసేన, బిజెపి

మన సాక్షి గొంతుక డెస్క్:



రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల పంపకాలపై టిడిపి కూటమిలో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వివరాలను సోమవారం ఉదయంలోపు అందించాలని సాధారణ పరిపాలనశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. వీటితోపాటు సొసైటీ, ప్రత్యేక బాడీల్లో ఉన్న పోస్టుల వివరాలు కూడా అందించాలని తెలిపింది. దీంతో కూటమిలోని పార్టీలు ఏ పార్టీకి ఎన్ని పోస్టులు ఇవ్వాలి, ఏ పోస్టులు ఎవరికి ఇవ్వాలి అనే అంశంపై కసరత్తు జరుగుతోంది. వివిధ శాఖల్లో సుమారు 95 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. వీటిల్లో 25 చైర్మన్ పోస్టులు జనసేన కోరినట్లు తెలిసింది. అయితే జనసేనకు, బిజెపికి ఎన్ని కేటాయిస్తారనేది తెలియాల్సి ఉంది. 2014-19 టిడిపి అధికారంలో ఉన్న సమయంలో బిజెపికి, జనసేనకు ఎలాంటి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇవ్వలేదు. జనసేన కూడా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో ఈ ప్రస్తావన కూడా రాలేదు. ఇప్పుడు కూటమిలో ఎవరికి ఏం కేటాయిస్తారనేది వేచిచూడాల్సి ఉంది. టిడిపిలో నామినేటెడ్ పోస్టులు కోరుతున్న వారిలో ఆశావహులు భారీగానే ఉన్నారు. మూడేళ్ల వరకు ఎమ్మెల్సీ పోస్టులు కూడా ఖాళీ అయ్యే అవకాశం లేదు. కేవలం ఐదు ఖాళీలు మాత్రమే వచ్చే ఏడాది రానున్నాయి. మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు కూడా నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే టిడిపి కార్యాలయంలో ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ జరుగుతోంది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీకి ఎవరు ఎలా పనిచేశారన్న అంశం ప్రాతిపదికగా అంతర్గతంగా ర్యాంకులు ఇవ్వాలని యోచిస్తోంది. ఇందుకు అనుగుణంగా పదవుల్లో అవకాశం ఇవ్వాలని చూస్తోంది. ఆశావహుల నుంచి వచ్చిన దరఖాస్తులను తొలుత టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్క్రూటినీ చేస్తారని టిడిపి నాయకులు చెబుతున్నారు. అనంతరం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తుది నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రి నీ చేద్దాం

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### మన సాక్షి గొంతుక డెస్క్:



మంగళగిరిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పీచ్ పాయింట్స్ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే వైయస్సార్ కు మనం అర్పించే నిజమైన నివాళి .రాహుల్ గాంధీని దేశ ప్రధానిగాచేయాలని హైదరాబాద్ గాంధీ భవన్ ప్రకాశం హాల్లో వైఎస్ఆర్ ఇచ్చిన పిలుపును నిజం చేయడానికి, వైయస్సార్ చివరి కోరికను నెరవేర్చడానికి ఉమ్మడి రాష్ట్రాల కాంగ్రెస్ కార్యకర్తలం ముందుకు సాగుదాం

తెలంగాణ రాష్ట్రానికి ఈరోజు నేను ఉప ముఖ్యమంత్రిగా పని చేస్తున్నానంటే ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ నాకు ఎమ్మెల్సీ గా మరియు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి రాజకీయ ఓనమాలు నేర్పించినందునే. ఈ దేశంలో ముఖ్యమంత్రులు వస్తుంటారు, పోతుంటారు. కానీ, ముఖ్యమంత్రిగా పని చేసిన దశాబ్దకాలం తర్వాత కూడా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా కనపడే నాయకుడు మన వైయస్సార్ కావడం గర్వనీయం.ప్రభుత్వ పాలన, పాలకులు ఈ ప్రజాస్వామ్య భారతదేశంలో ఎలా ఉండాలో చూపించిన గొప్ప నాయకుడు వైయస్సార్ అభివృద్ధి- సంక్షేమం రెండు కళ్ళు లాగా ముందుకు తీసుకువెళ్లడం వల్ల ఆంధ్రప్రదేశ్లో పుట్టడం మా అదృష్టం అని పేదలు మధ్యతరగతి ప్రజలు భావించేలా అద్భుత పాలన అందించిన డాక్టర్ వైయస్సాండబ్బు లేని పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకువచ్చి నేనున్నానని భరోసా ఇచ్చి దేశానికి మార్గదర్శకంగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్సార్ రాష్ట్రంలో పాదయాత్ర చేసిన సమయంలో రైతుల బాధలు చూసి వారి సమస్యలు తెలుసుకొన్న వైయస్సార్ రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడానికి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒప్పుకోనప్పటికీ వారందరినీ ఒప్పించి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉచిత కరెంటు హామీని పొందుపరిచి అధికారంలోకి రాగానే తొలి సంతకం చేసిన దార్శనీకుడు డాక్టర్ వైయస్సార్ చదువుకోవాలన్న పేద బిడ్డల ఆశలను, చదివించాలన్న తల్లిదండ్రుల కోరికను నెరవేర్చడానికి నేనున్నానని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉమ్మడి రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని విద్యార్థుల కోసం తీసుకువచ్చిన విద్యావేత్త డాక్టర్ వైయస్సార్ తెలుగు రాష్ట్రాల ప్రజలు ప్రపంచం తో పోటీపడి ప్రపంచంలో అగ్ర కంపెనీలలో సీఈఓ పోస్టులను నేడు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు అంటే ఆనాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఫీజు నెంబర్స్మెంటు పథకం ఫలితమే ఉమ్మడి రాష్ట్రంలో గుడిసె అనేదే ఉండకూడదని ఇందిరమ్మ ఇండ్లను కుల మత ప్రాంతా రాజకీయాల రహితంగా పేదలకు అందించిన అభివృద్ధి ప్రదాత డాక్టర్ వైయస్సార్ డాక్టర్ వైయస్సార్ సారథ్యంలో తర్ఫీదు పొంది కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, శాసనమండలి చీఫ్ విప్ గా పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అసెంబ్లీ చట్టాలపై, పరిపాలన, విధానపరమైన అంశాలపై డాక్టర్ వైయస్సార్ మాకు తర్ఫీదు ఇచ్చారు.అసెంబ్లీ సమావేశాలు ముగిసిన మరుసటి రోజునే రచ్చబండ కార్యక్రమం నిర్వహించాలని డాక్టర్ వైయస్సార్ అన్నప్పుడు ఒక్కరోజు గ్యాప్ ఇద్దామని కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు కోరినప్పటికీ ఒక్క నిమిషం కూడా వృధా చేయడానికి వీలు లేదని రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరి మనందరికీ దూరంగా వెళ్లడం చాలా బాధాకరం వైయస్సార్ ఆలోచన, ఆయన మాటలు, ఆయన పాలల్లో వేసిన బీజాలు నేడు దేశానికి ఆదర్శంగా ఉన్నాయి ఆనాటి వైయస్సార్ పాలన అంశాలే నేడు దేశానికి అజెండగా మారాయి డాక్టర్ వైయస్సార్ ఏపీలో పుట్టడం పిసిసిగా అధ్యక్షుడిగా పని చేయడం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేయడం మనందరి అదృష్టం వైయస్సార్ ఆలోచన విధానం, ఆయన మార్గాన్ని ముందుకు నడిపించడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మనందరి ఏకైక లక్ష్యంగా ముందుకు వెళ్దాం.

## ఏ.సీ.బీ కి చిక్కిన ఎస్సై,




మన సాక్షి గొంతుక/ మెదక్:

లంచం తీసుకుంటుండగా ఓ ఎస్సైని ఏ.సీ.బీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన ఓ జర్నలిస్టును కూడా అరెస్టు చేసారు.మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ స్టేషన్ ఎస్సై ఆనంద్ గౌడ్ ఇసుక తరలిస్తున్న ఓ టిప్పర్ ను పట్టుకున్నాడు

స్వాధీనంలో ఉన్న టిప్పర్ ను ఇవ్వడానికి 20 వేల రూపాయలు డిమాండ్ చేసాడు. బిక్కనూర్ కు చెందిన "మెట్రో ఈవినింగ్ జర్నలిస్టు" మస్తాన్ "మధ్యవర్తి"గా ఉన్నాడు.బాధితుడి "పిర్యాదు" మేరకు ఏ.సీ.బీ అధికారులు "లంచం" తీసుకుంటుండగా సోమవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## తెలంగాణపై టీడీపీ ఫోకస్..

మన సాక్షి గొంతుక డెస్క్

తెలంగాణలో రాజకీయ సమీకరణలు రోజురోజుకు మారుతున్నాయి. ఓవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లోకి క్యూకడుతున్నారు. దీంతో ఆ పార్టీ బలహీనపడుతూ వస్తోంది. కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఆచితూచి అడుగులేస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసేందుకు హస్తం పార్టీ తన ప్రణాళికలు రూపొందిస్తుంది. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకోవాలనే ఆలోచన చేస్తోంది. దీనిలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అదే సమయంలో తెలంగాణలో పూర్వవైభవం సాధిస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఆసక్తిరేపుతున్నాయి. చంద్రబాబు నాయుడు ఆదివారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన గడ్డపై తెలుగుదేశం పార్టీ మళ్లీ బలపడుతుందంటూ కార్యకర్తలనుద్దేశించి వ్యాఖ్యానించారు.




## వైయస్సార్ కు ఘన నివాళులు అర్పించిన జగన్

మన సాక్షి గొంతుక డెస్క్::



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైసీపీ అధినేత జగన్ నివాళులర్పించారు. వైఎస్సార్ జిల్లాలోని ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతీమణి భారతితో కలిసి పుష్పాంజలి ఘటించారు. తండ్రి సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అనంతరం తండ్రి సమాధి వద్ద జగన్మోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తల్లి వైఎస్ విజయమ్మ, జగన్ను కౌగిలించుకొని భావోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా తల్లిని ఆయన సముదాయించారు. అనంతరం జగన్ తన మూడు రోజుల పర్యటన ముగించుకొని తాడేపల్లికి బయల్దేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ సీఎం

మన సాక్షి గొంతుక డెస్క్::



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ సీఎం

జార?ండ్ మాజీ సీఎం చంపై సోరెన్ మళ్లీ మంత్రి అయ్యారు. హేమంత్ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. చంపై సోరెన్‌తోపాటు మరో పది మంది నేతలతో మంత్రులుగా జార?ండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. సీఎం హేమంత్ సోరెన్‌తో సహా 12 మంది సభ్యుల కేబినెట్‌లో కొత్త వారికి చోటు దక్కింది.

## టీజేయు ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి కి సన్మానం



జులై 9 మన సాక్షి గొంతుక

ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తాను తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా నరేంద్ర గుప్తా మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందు ఉంటానని, అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడే జర్నలిస్టులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు,ఈ కార్యక్రమంలో ఎండిఓ నిరంజన్ వలి,టీజేయు గౌరవ అధ్యక్షుడు నోముల రవీందర్ రెడ్డి, టిజేయు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,టిజేయు టీజేయు మండల ఉపాధ్యక్షుడు ఎస్.కె అజిత్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టిజేయు మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,టీజేయు సహాయ కార్యదర్శి పానుగంటి బాలగంగాధర్,టీజేయు కోశాధికారి కట్టెకోల రమేష్,టిజేయు మండల కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ.




వైయస్ వీరాభిమాని బొడ్డు ప్రవీణ్.
మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో వైయస్ వీర అభిమాని బొడ్డు ప్రవీణ్, గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ స్కూల్ లో మరియు అంగన్వాడి సెంటర్లో వైయస్ జయంతిని పురస్కరించుకొని రాజశేఖర్ రెడ్డి ఫోటోకు దండ వేసి కేక్ కట్ చేశారు, అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు, అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ, రాజశేఖర్ రెడ్డిని తెలుగు ప్రజలు ఎనాడు మరిచిపోరని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో నిలిచిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



జూలై 9 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయం తరపున

ఇటీవల భువనగిరి లో జరిగిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ లో మండల కి చెందిన సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు బూడిద శ్రీ హర్ష %ం/శీ% బూడిద శేఖర్,కోరె మోహిత్ రత్న %ం/శీ% కోరె అశోక్ స్టేట్ సెలక్షన్స్ కి ఎంపిక కావడం జరిగింది,వీరు 2024-25 విద్యా సంవత్సరానికి తేదీ 11/07/2024 రోజు హాకీం పెట్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ కి హాజరుకానున్నారు.వీరిని పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు,ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్,వైస్ ప్రిన్సిపాల్ కొమిరిశెట్టి ఐలయ్య,మరియు ఉపాధ్యాయలు,తోటి విద్యార్థులు తల్లి దండ్రులు అభినందనలు తెలిపారు.

## వైఎస్ఆర్ కు ఘన నివాళులు



పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్
మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బచ్చన్నపేట మండలం పడమటి కేశ్వాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరుగొండ పరశురాములు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్. నిమ్మ సంజీవరెడ్డి. గ్రామ శాఖప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల నరసింహ యాదవ్ . గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు సుండు రవీందర్ కొమ్ము శ్రీధర్, బండారి భాస్కర్. ఆరుగొండ సాయిరాం. ఎర్రోళ్ల రాజు. కాగిత శ్రీనివాస్ రెడ్డి. కాగితా అమరేందర్ రెడ్డి. తుప్పుడు రాములు. పెద్దరాం నరసింహులు. కొమ్ము ఇస్తారి. మర్రి లక్ష్మణ్. తుప్పుడు మల్లయ్య. తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన ఎస్సైగా కృష్ణయ్య




జూలై 9 మన సాక్షి గొంతుక

ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో కృష్ణయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు అలాగే మండల కేంద్రంలో మరియు మండల పరిసరాల ప్రాంత గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి,సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలి, వాహనదారులు మైనర్లకు వెహికిల్స్ ఇచ్చి రోడ్ల మీదికి పంపిస్తే బైకు యజమానిపై చర్యలు తప్పవు, ముఖ్యంగా యువత గంజాయి కి బానిస కావద్దని నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులకు దూరంగా ఉండాలి అని యువతను కోరారు,ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు,యాకూబ్,నరేందర్, హుస్సేన్,శీను,రామచందర్,లక్ష్మణ్, ఆంజనేయులు,విజయ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి



మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేటకొమ్మూరి ప్రతాప్ రెడ్డిఆదేశాల మేరకు

మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి ,ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, నువ్వు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని, పేద ప్రజలకు వరంగల్ నిలిచిన ఆరోగ్యశ్రీ ఉచిత కరెంటు రుణమాఫీ ఇలాంటి పథకాలు తీసుకువచ్చి పేద ప్రజల సంక్షేమమే ఏకైక నిజంగా నిలిచిన నాయకుడు అని అన్నారు ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిలి స్వామి,టౌన్ ఉపాధ్యక్షుడు కవ్వం రాజిరెడ్డి, గంధమల కృష్ణయ్య, లక్కర్స్ వెంకటేశ్వర్లు, మహమ్మద్ గౌస్ ,గోలి బుచ్చిరాజ్, యూసుఫ్, రామకృష్ణ, పెద్దటి శీను, కొత్తపల్లి కిరణ్, వడ్డేపల్లి వెంకట్, రెడ్డి చిమ్ముల సుధాకర్ రెడ్డి, పెనుమెల్లి వెంకటేష్, దాచుపల్లి రాజయ్య, నీల మల్లేష్, మచ్చ సుధాకర్ ,అట్ల నర్సిరెడ్డి, పులిగిల్ల కనకయ్య, వలబోజు భాస్కరాచారి, బండ్లపల్లి పెంటయ్య ,కూంద్ర జార్జి రాగిశెట్టి, కిషన్, కర్రె రవి ,ఎండి అస్సాం, గంధమల ప్రవీణ్, రాగిశెట్టి శ్రీను, గంధమల్ల రమేష్, అల్వాల్ ఉప్పలయ్య, పురాణం, శీను కామెడీ అమృత రెడ్డి నర కరుణాకర్, అబ్బ సాయిలు ,గంధమల్ల జంపయ్య పనుపెల్లి నర్సారెడ్డి పెద్ద చిట్టి మోహన్ రెడ్డి మండల యూత్ నాయకులు కంటెం కరుణాకర్ అఖిల్ మాల అభి వర్మ మోహన్ గౌడ్ లక్కాస్ శ్రీకాంత్ వర్మ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ పై చర్యలు తీసుకోవాలి

జులై 9 మన సాక్షి గొంతుక

మోత్కూర్ మండల కేంద్రంలోని వైన్ షాపుల నుంచి రిపోర్టర్ల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేసిన మోత్కూర్ ఈనాడు రిపోర్టర్ ఎస్ఎన్.చారి పై మోత్కూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. మోత్కూర్ లో 4 వైన్ షాపుల నుంచి రూ.50 వేలు వసూలు చేయడంతో తమ పేర్లు చెప్పి ఎలా వసూలు చేస్తారని, తమనెందుకు బద్నాం చేస్తారని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు ఎస్ఐకి ఫిర్యాదు చేశారు.వైన్ షాపుల నుంచి డబ్బులు వసూలు చేశారని మా యాజమాన్యాలకు ఫిర్యాదులు వెళ్లడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఘన సన్మానం




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లాబచ్చన్నపేట మండలంలోఆలింపూర్ గ్రామంలో ఎంపీటీసీగా పదవీ విరమణ పొందుతున్న మొహమ్మద్ మసూద్ కు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు గ్రామంలో వివిధ వర్గాల ప్రజలు ఆదరాభిమానాలతో ఘన సన్మానం నిర్వహించారు, అనంతరం మసూద్ మాట్లాడుతూ, తమ ఐదేళ్ల పాలనలో రెండు సంవత్సరాలు కరోనా కష్టకాలంలో గడిచిపోయింది అని కరోనా సమయంలో గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకున్నామని గడచిన ఐదేళ్లలో గ్రామంలో ఎంపీ నిధుల కింద ఐదున్నర కోట్ల రూపాయలతో బచ్చన్నపేట బసిరెడ్డిపల్లి నుండి ఆలింపూర్ వరకు రోడ్డు వెంచడం జరిగింది పది లక్షల రూపాయలు వివిధ అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు ,ప్రత్యేకంగా పిఓటి కింద 120 మంది రైతులకు సీలింగ్ పట్టాలు ఇప్పిచ్చామని 98 పెన్షన్లు, అదేవిధంగా మండలంలో మండల పరిషత్ ప్రతిపక్ష నేతగా అనేక సమస్యలు పరిష్కరించడానికి బలమైన గొంతు వినిపించామని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి నీ గ్రామస్తులు సన్మానించారు ,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అంగన్వాడీ టీచర్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాకాల కర్ణాకర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి నరసింహులు, బిజెపి పార్టీ యూత్ అధ్యక్షులు గంగారబోన నరసింహులు, మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఇక్బాల్, నజీర్, మంతపురి రాములు, శాంతయ్య, పరమేష్ ,శ్రీనివాస్, పెద్దపాటి, కరుణాకర్ ,గంట తిరుపతిరెడ్డి, పర్వతం పాపయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పారుపల్లి సంపత్ ,మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు వీరితోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

విద్యుత్ షాక్ తగిలిన పాడి పశువును కాపాడపోయి యువకుడు జంగిటి స్వామి (30) మృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండల

నారాయణపురం గ్రామంలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా నారాయణపురం గ్రామానికి చెందిన జంగిటి స్వామి(30) గ్రామంలోని పోతులోని కుంట భూమిలో పాడిపశువులను మేపుతుండగా పాడిపశువు కొమ్ము కు విధ్యుత్ స్తంబం నుండి జారీ ఉండబడిన పవర్ సప్లై లేని లైన్ కాసారం బెండై ఎల్ టీ లైన్ తగలడంతొ లూజు లైన్ కు పవర్ సప్లై కావడంతో పాడిపశువును కాపడపోయిన జంగిటి స్వామి అక్కడికక్కడే మృతి చెందగా పాడిపశువు మృతి చెందింది. మృతుడికి తల్లి అన్నదమ్ములు ఇద్దరు ఉన్నారు. సంఘటన స్దలానికి బచ్చన్నపేట ఎస్ఐ సతీష్ చేరుకోని జరిగిన సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు

## వాహనాల తనిఖీ



జులై 9 మన సాక్షి గొంతుక

ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో మోత్కూర్ రాయగిరి ప్రధాన రహదారిపై కామునిగూడెం స్టేజివద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తాగి వాహనాలు నడపకూడదు అలాగే ఎప్పుడూ వాహనానికి సంబంధించిన పత్రాలు దగ్గరే ఉంచుకోవాలి హెల్మెట్ లేకుండా బండి నడపకూడదు మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాకూబ్,నరేందర్,మల్లయ్య హుస్సేన్,శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# అబద్ధాలు చెప్పారు... అధికారంలోకి వచ్చారు

ఎంపీటీసీ లకు,సర్పంచులకు గౌరవ వేతనం కూడా ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం
ప్రతిపక్షంలో ఉన్న భయపడవలసిన పనిలేదు
బీఆర్ఎస్ పాలనలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటిసిల పనితీరు ఆదర్శనీయం
బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
సన్మాన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

మన సాక్షి గొంతుక /జులై 08,(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులకు, ఎంపీటీసీలకు కనీస గౌరవ వేతనం ఇవ్వలే స్థితిలో ఉందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవి ముగిసిన సందర్భంగా షాద్ నగర్ పట్టణం కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమంలో ఆయన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో ప్రజలకు అబద్ధాలు చెబుతూనే నమ్ముతారని చెప్పడాన్ని మనమందరం విన్నామని, ఆ ప్రచారంతోనే ఆ పార్టీ నాయకులు గ్రామీణ ప్రాంతాలలో అబద్దాలను ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించుకున్నారనే విషయాన్ని మనమందరం గమనించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి అబద్ధాలు చెప్పడం సర్వసాధారణమైనవి అని, గత రాజకీయ చరిత్ర కూడా ఇదే విషయాలను చెప్తాయని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడవలసిన అవసరం లేదని, ప్రజా సమస్యలపై నిత్యం ప్రజల్లో ఉండాలని కోరారు. ఏ కార్యకర్తకైనా అన్యాయం జరిగితే, మనమందరం సమిష్టిగా కార్యకర్తల పక్షాన నిలువాలని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పని చేశారే తప్పా, కార్యకర్తలను పట్టించుకోవడంలేదని విమర్శలు చేయడం సరికాదని అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వారి వారి గ్రామాలు,మండలాల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డారని, ఎన్నో నిధులను వెచ్చించి స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, పారిశుద్ధ్యం, సిసి రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, కమ్యూనిటీ భవనాలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చెరుగని ముద్ర వేసుకున్నారని కొనియాడా రు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, రెండువేల పింఛన్లు, గురుకుల పాఠశాలల ఏర్పాటు వంటి సంక్షేమ పథకాల అమల్లో మీరు కూడా భాగస్వాములు కావడం మనందరికీ గర్వకారణం అని చెప్పారు. వెనుకబడిన తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపి, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలిపిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయన స్ఫూర్తితో మనమందరం రానున్న రోజుల్లో ప్రజాసేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఇందులో భాగంగానే షాద్ నగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసిలను, మాజీ జడ్పిటిసిలను, మాజీ సర్పంచులను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.







